# APS RTC



## ప్రకటన

### ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ మరియు మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ యొక్క నియామకం

APSRTCలో దిగువ తెలిపిన ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి నేరుగా నియామకం నిమిత్తం APSRTC వెబ్‌సైట్ **http://apsrtc.cgg.gov.in** ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈ నియామకం యొక్క నియమ నిబంధనలను స్వయంగా నెరవేర్చడం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చును. డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు కూడా ఆన్‌లైన్‌లోనే దాఖలు చేయవల్సి ఉంటుంది.

1. ఖాళీల సంఖ్య:

ఎ) ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ (TST) ... **104 ఉద్యోగాలు**

బి) మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ ... **138 ఉద్యోగాలు**

జోన్‌వారీగా మరియు కేటగిరీవారీగా మొత్తం ఖాళీల విభజనను 18-1-2012 నుండి వెబ్‌సైట్ **http://apsrtc.cgg.gov.in** నందు చూడవచ్చును.

● చట్ట ప్రకారం రిజర్వేషన్ కల్పించబడుతుంది. ● BC-E గ్రూపు కొరకు రిజర్వేషన్ ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉత్తర్వులు మరియు గౌరవనీయ న్యాయస్థానం సమక్షంలో అపరిష్కృతంగా ఉన్న లిటిగేషన్ యొక్క తీర్పునకు లోబడి ఉంటుంది. ● పైన తెలిపిన ఉద్యోగాల సంఖ్య తాత్కాలికం. వాటి సంఖ్య పెరగవచ్చును లేదా తగ్గవచ్చును. ● శారీరక వికలాంగులు ఈ ఉద్యోగాలు రెండింటికి అర్హులు కారు.

**2. విద్యార్హతలు:**

| కేటగిరి | విద్యార్హతలు | వయసు |
|---|---|---|
| ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ | అభ్యర్థి తప్పనిసరిగా 1-7-2011నాటికి 18 సంవత్సరాల కన్నా తక్కువ మరియు 25 సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు కలిగి ఉండరాదు. SC/ST/BC అభ్యర్థులకు 5 సం॥ల వరకు వయస్సు సడలింపు ఉండును. మాజీ సైనికోద్యోగులకొరకు గరిష్ఠంగా 45 సం॥లు దాటరాదనే నిబంధనకు లోబడి, రక్షణరంగంలో సేవలందించిన వ్యవధికి అదనంగా 3 సం॥ల వరకు సడలింపు ఉంటుంది. |
| మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ | ఆం.ప్ర. ప్రభుత్వం, సాంకేతిక విద్యాశాఖచే నిర్వహించబడిన డిప్లొమా ఇన్ ఆటోమొబైల్/ మెకానికల్ ఇంజనీరింగ్ లేదా ఇదే పాఠ్యాంశంలో తత్సమాన అర్హత. ఆటోమొబైల్/మెకానికల్ ఇంజనీరింగ్ పాఠ్యాంశంలో ఉన్నత అర్హతలైన B.E/B.Tech/AMIE కలిగియున్న అభ్యర్థులు కూడా అర్హులు. | |

**3. ఎంపిక పద్ధతి:** ఆబ్జెక్టివ్ టైపు వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా ఉంటుంది. ఎ) క్వాలిఫైయింగ్ డిగ్రీలో మార్కులు బి) NCCలో సాధించిన అంశాలకు వెయిటేజి మార్కులు ఇవ్వబడతాయి. వ్రాత పరీక్షలో ఉన్నత ర్యాంకు సాధించిన వారు మాత్రమే కమ్యూనిటీ వారీగా మరియు జోన్ వారీగా ఇంటర్వ్యూకు పిలువబడతారు. **జోనల్/స్థానిక అభ్యర్థిత్వం:** జాబితా రెండు భాగాలుగా తయారు చేయబడుతుంది. మొదటి భాగంలో స్థానికుల మరియు స్థానికేతరుల ఉమ్మడి మెరిట్ జాబితాని కలిగిన 30% ఉద్యోగాలు మరియు మిగతా రెండవ భాగంలో స్థానికులను మాత్రమే కలిగిన 70% ఉద్యోగాలు ఉంటాయి మరియు సదరు ఉద్యోగాలు రిజర్వేషన్ నియమాన్ని తగువిధంగా పాటిస్తూ భర్తీచేయబడతాయి. **4. శిక్షణా వ్యవధి:** నెలకు రూ. 9280/-ల స్టైఫండ్ మీద ఒక సంవత్సరం **5. జీత శ్రేణి:** విజయవంతంగా శిక్షణ పూర్తి అయిన మీదట ఎంపికయిన అభ్యర్థులు రూ. 9280-290-12760-320-15320-340-19400-365-23780 + అనుమతించబడిన సాధారణ అలవెన్స్‌లు కలిగిన టైం స్కేల్‌లో డిప్యూటి సూపరింటెండెంట్ (ట్రాఫిక్)/ డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్)గా నియమించబడతారు. మరియు ప్రొబేషన్ మీద ఉంచబడతారు. **6. దరఖాస్తు చేయు విధానము:** ఖాళీల విభజన, జీత శ్రేణి, వయసు, కమ్యూనిటి, విద్యార్హతలు మరియు వ్రాత పరీక్ష కొరకు సిలబస్‌తో పాటు ఇతర సూచనలను కలిగిన వివరమైన ప్రకటనను వెబ్‌సైట్ **http://apsrtc.cgg.gov.in** నందు **18-1-2012** నుండి చూడవచ్చును.

**a.** వివరమైన ప్రకటనను క్షుణ్ణంగా చూచి, ఫీజు చెల్లించే ముందు మరియు దరఖాస్తు చేసే ముందు జాగ్రత్తగా ఈ నియామకం కొరకు వారి అర్హత గురించి వారే నిర్ణయించుకోవాలని మరియు /ఆన్‌లైన్‌లో పూర్తిగా వివరాలను నమోదు చేయాలని దరఖాస్తుదారులకు సూచించడమైనది. **b.** రిఫరెన్స్ ID కలిగిన ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం యొక్క ప్రింట్-అవుట్‌ను, భవిష్యత్ అవసరార్థం, తమ వద్ద ఉంచుకోవలసినదిగా అభ్యర్థులను కోరడమైనది. **c.** చివరి తేది రద్దీని నివారించేందుకు చివరి తేదీకి బాగా ముందుగానే ఆన్‌లైన్ విధానము ద్వారా మాత్రమే దరఖాస్తును అభ్యర్థులు దాఖలు చేయవలెను. **d.** చేతితో వ్రాయబడిన/టైప్ చేయబడిన/ఫోటోస్టాట్ కాపీలయిన ప్రింట్ చేయబడిన దరఖాస్తుఫారం తపాలా ద్వారా లేదా స్వయంగా APSRTCచే అంగీకరించబడదు. **e.** డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు కూడా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేయవలెను. f. రెండు ఉద్యోగాలుఅనగా TST మరియు MST కొరకు దరఖాస్తు చేయాలనుకుంటున్న అభ్యర్థులు సింగిల్ ఆన్‌లైన్ దరఖాస్తు మీద మాత్రమే దరఖాస్తు చేయవలెను.

గమనిక: అభ్యర్థి యొక్క ప్రయోజనార్థం మరియు ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేయుట కొరకు వీలుకల్పించేందుకు, విద్యార్హత వివరములు, పుట్టిన తేది, మాజీ సైనికోద్యోగుల వివరాలు, కమ్యూనిటి, చిరునామా & పిన్‌కోడ్, ప్రాథమిక అర్హత వివరాలు, పొందిన మార్కులు, ఫోటో వగైరాల్లాంటి వివరాలు కలిగిన వారి పూర్తి బయోడేటాను ఆన్‌లైన్ దరఖాస్తు భర్తీ చేయటానికి ఉద్యుక్తులయ్యే ముందు తమ వద్ద ఉంచుకోవలసినదిగా వారికి సూచించడమైనది. డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు నియామకం తేదీ వివరాలను తమ వద్ద సిద్ధంగా ఉంచుకోవలెను.

**7. ఫీజు:** చెల్లించవలసిన ఫీజు దిగువ తెలిపిన ఫీజు స్ట్రక్చర్‌లో చూపబడినది.

| కమ్యూనిటీ | ఒక ఉద్యోగం కొరకు మాత్రమే అనగా TST కొరకుగానీ లేదా MST కొరకు గానీ దరఖాస్తు చేస్తున్నట్లైతే చెల్లించాల్సిన ఫీజు | TST మరియు MST రెండు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేస్తున్నట్లైతే చెల్లించాల్సిన ఫీజు |
|---|---|---|
| OC | 400 | 600 |
| SC/ST/Ex-Ser/డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు | 200 | 200 |

గమనిక: SC/ST/మాజీ సైనికోద్యోగులు/ డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు, ఒక ఉద్యోగానికి గాని లేదా రెండు ఉద్యోగాలకుగాని దరఖాస్తు చేస్తున్నట్లయితే, రూ. 200/- మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఆంధ్రప్రదేశ్ కాక ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు జనరల్ కేటగిరీగా మాత్రమే పరిగణించబడతారు మరియు వారు పైన తెలిపిన నిర్ణీత ఫీజును చెల్లించవలసి ఉంటుంది. **8. ఫీజు చెల్లింపు విధానం:** దరఖాస్తుదారు, నోటిఫికేషన్ ప్రకారం నిర్ణీత ఫీజును తొలుత ఏదేని ఒక A.P.ఆన్‌లైన్ సెంటర్‌లో చెల్లించి, జర్నల్ నెంబరు (12 అంకెలు)తో ఫీజు చెల్లించిన రశీదును పొందవలెను. A.P.ఆన్‌లైన్ సెంటర్లచే ప్రతి వ్యక్తిగత దరఖాస్తుదారునకు నిర్దుష్ట జర్నల్ నెంబరు ఇవ్వబడుతుంది. **9. దరఖాస్తు దాఖలు:** ఫీజు చెల్లించిన తరువాత అభ్యర్థులు, వివరమైన నోటిఫికేషన్, యూజర్‌గైడ్ మరియు దరఖాస్తు ఫారం చూచు నిమిత్తం వెబ్‌సైట్ http://apsrtc.cgg.gov.inను చూడవలెను. దరఖాస్తులోని అన్ని సంబంధిత అంశాలను దరఖాస్తుదారు తప్పనిసరిగా భర్తీ చేయవలసి ఉంటుంది. దరఖాస్తును దాఖలు చేసిన వెంటనే దరఖాస్తుదారు, డౌన్‌లోడ్ చేసుకొనుటకు వీలైన PDF డాక్యుమెంట్ రూపంలో ఒక అక్నాలెడ్జిమెంట్‌ను పొందుతారు.

**10. ముఖ్యమైన తేదీలు:**

**AP ఆన్‌లైన్ సెంటర్‌లో ఫీజు చెల్లించుటకు ప్రారంభ తేది– 18-1-2012**

**ఆన్‌లైన్ దరఖాస్తును భర్తీ చేయుటకు ప్రారంభ తేది– 19-1-2012**

**AP ఆన్‌లైన్ వద్ద ఫీజు చెల్లించుటకు చివరి తేది– 4-2-2012, సా.గం. 5.00 వరకు**

**దరఖాస్తు అప్‌లోడింగ్‌కు చివరితేది– 6-2-2012 సా.గం. 5.00 వరకు**

**11.** ఎట్టి కారణములు తెలుపకుండగనే ఏ దశలోనైనా నియామకపు ప్రక్రియను/నోటిఫికేషన్‌ను రద్దు చేయుటకు కార్పొరేషన్‌కు హక్కు కలదు. వివరాలకు చూడండి. మా వెబ్‌సైట్ **www.apsrtc.gov.in** కార్పొరేట్ e-మెయిల్ **ID: info@apsrtc.gov.in**

No. R2/684(28)/2011-HRD

తేది: 26-12-2011

సం/- **వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్**